మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రాష్ట్ర ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు కనిగిరి మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఏఐటీయుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరి కోటయ్య, చియాద్రి అశోక్, మస్తాన్, ఐజక్, పవన్, సుబ్రమణ్యం, రహిమాన్, ముజమిల్, శామ్యేలు, గంగవరపు కిరణ్, నాసర్, సాల్మన్, రాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

సున్నా ఖాతా భూ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పామూరు : మండలంలో నెలకొని ఉన్న సున్నా ఖాతా భూ సమస్యలను పరిష్కరించాలని శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌తో కలసి వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌కి శుక్రవారం అమరావతిలో వినతిపత్రం అందజేశారు. మండలంలో 29 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 79 గ్రామాలలో 5927 సున్నా ఖాతా భూ సమస్యలు ఉన్నాయని, దీంతో ప్రభుత్వ పథకాలు అందగా వ్యవసాయ రైతులు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌కి వినతిపత్రంలో వివరించారు. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్ జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారమునకు కృషి చేస్తానని తెలిపినట్లు హుస్సేన్ రెడ్డి తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు.

'ఈ-పంట' నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగలక్ష్మి ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని వాగుమడుగు గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రైతులు వారు సాగుచేసిన పంటలను పొలం వద్దనే గ్రామ వ్యవసాయ సహాయకులు చేతపంట నమోదు చేయించు కోవాలన్నారు. 30వ తేదీ వరకు పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని పంట నమోదు చేయించు కొనని రైతులకు పంటల బీమా పంట నష్టపరిహారం సున్నా వడ్డీ రుణాలు వర్తించవన్నారు. కౌలుకార్డు కలిగి ఉన్న రైతులు కూడా తమ పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పొలం వద్దకు వచ్చి పంటలను పరిశీలించి అక్కడనే పంటలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాగు మడుగు గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జలదీక్ష

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హస్తమున్నదని, కుట్రలతో చంద్రబాబు నాయుడుని జైలుకు పంపడం అన్యాయమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి యారవ ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేపట్టుతున్న ఆందోళనలలో భాగముగా శుక్రవారం మండలము లోని మోపాడు రిజర్వాయర్‌లో మోరబోయిన గిద్దయ్య ఆధ్వర్యంలో ఫ్లే కార్డులు చేపట్టి జల దీక్ష చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారబోయిన హుస్సేన్ రావు యాదవ్, రాహుల్ యాదవ్, మోపాడు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా స్కూల్ గేమ్స్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం కంచర్ల వారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. అండర్ 14, 17 బాల బాలికల ఖోఖో, టెన్నికాయిట్, త్రో బాల్, యోగ క్రీడాంశాలలో పోటీలు ఎంపికలు నిర్వహించారు. ఆరు మండలాల నుంచి 500 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు .కనిగిరి నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన జట్లను ఈ నెల చివరి వారంలో ఒంగోలులో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అండర్ 14,17 జట్లు పంపటం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ భవనం కాశీ విశ్వనాథరెడ్డి తెలిపారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరులో ఈనెల 18వ తేదీన భక్తులు వీధి వీధిన ఏర్పాటు చేసిన మండపాలలో కొలువు దీరిన గణనాథులకు పూజలు చేసి ఐదవ రోజు శుక్రవారం నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఉదయం నుంచి నిర్వాహకులు గణేశునికి ప్రత్యేక పూజలు, లడ్డు పాటలు, అన్నదానాలు నిర్వహించారు. యువకులు కేరింతలతో ఉట్టి కొట్టారు, గులాములు చల్లుకున్నారు. అనంతరం మేళ తాళాలతో, డీజే చప్పుళ్లతో, బాణసంచా పేల్చుతూ గులాములు చల్లు కుంటూ, జై గణేశా నినాదం తో పట్టణ ప్రధాన వీధులు దగ్గరిల్లాయి. పట్టణంలోని పాత చెరువు ఎండిపోవడం, మన్నేరులో నీరు లేకపోవడంతో పది కిలోమీటర్ల దూరంలో బొట్లగూడూర్ లోని మన్నేరు వాగుకు గణనాథులను తరలించాల్సి వచ్చింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన సిఐ కాటూరి శ్రీనివాసరావు, ఎస్ఐ సురేష్‌బాబులు పర్యవేక్షించారు.

తూర్పులో రూ.22 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతు న్న సంక్షేమ ఫలాల తీరును చూసి ఇతర రాష్ట్రాలు హర్షిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా అన్నారు. తూర్పు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 4వ వార్డులోని జాకీర్ హుస్సేన్ నగర్ 2,3,4 లైన్లలో రూ. 22 లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేసే ప్రశక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో 4 వార్డు కార్పొరేటర్ మహమూద్, కానూరి నాగేశ్వరి, సుబ్బులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలి

జేసీ కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర-దర్శి : ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే త్వరగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. స్పందన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం దర్శి మండల స్థాయి స్పందన కార్యక్రమం స్థానిక శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 170 అర్జీలు వచ్చినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలన్న 'లక్ష్యంతో స్పందన కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ అధ్యక్షతన స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గత నాలుగు నెలలుగా నియోజకవర్గ కేంద్రాలలోనూ స్పందన కార్యక్రమాలను చేపట్టామన్నారు. స్పందన కార్యక్రమాలను మరింతగా క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి మండల కేంద్రాలలో నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి బుధ, శుక్ర వారాలలో జిల్లా స్థాయి. అధికార యంత్రాంగం మొత్తం మండలాలకు తరలి వెళ్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రతి మండలంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. స్పందన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా సహేతుకంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. గతంతో పోలిస్తే అర్జీలు పునరావృతం అవుతున్న శాతం గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. పునరావృతమవుతున్న మిగతా పిటిషన్లపైనా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన చెప్పారు. స్పందన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం 'వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయి అధికారులు స్పందన అర్జీలను - పరిష్కరిస్తున్న తీరును ఆయా శాఖల జిల్లా అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.1. అలయ్ కుమార్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్.. లోకేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎం.పి.డి.ఓ. కుసుమ కుమారి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ అధికారిని అభినందించిన సీఎం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గురువారం అసెంబ్లీ హాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డిని ఏపీ ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదల అశోక్ బాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గడపగడపలో ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ముందుకు తీసుకు వెళ్తున్న అశోక్ బాబు స్వయంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకున్న పేషెంట్లను కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి అన్ని విధాల అండగా ఉంటున్న అశోక్ బాబును అభినందించారు. రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వార ఉచిత వైద్యం అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఏపీ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించినందుకు చిత్తశుద్ధితో సీఎం జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన ఆరోగ్యశ్రీ సేవలను ప్రతి పేదవాడి గడపకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని డాక్టర్ యాదల అశోక్ బాబు తెలియజేశారు. పేదవారికి అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవల గురించి కొంతసేపు ముచ్చటించారు.

పాడి రైతులకు ప్రభుత్వం అండ : డాక్టర్ బేబి రాణి

విశాలాంధ్ర-దర్శి : పాడేరు అభ్యున్నతికి ప్రభుత్వం కోపరేటివ్ బ్యాంకుల ద్వారా అండగా నిలుస్తుందని జిల్లా ప్రస్తుత శాఖ అధికారి డాక్టర్ బేబీ రాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ రుణమేళలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పథకాల గురించి వివరించారు. కోపరేటివ్ బ్యాంకు ద్వారా పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల రుణ సదుపాయాల గురించి పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పురుషోత్తమరాజు రాజంపల్లి బస్సు వైద్యాధికారి డాక్టర్ నాగమణి పిడిసిసి దర్శి సహాయక మేనేజర్ రూట్ ఇన్చార్జ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సరఫరా బిల్లులకు సీఎం గ్రీన్ సిగ్నల్

- క్యాబినెట్‌లో సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సురేష్
- బిల్లులు అప్లోడ్ చేయాలని ఆదేశాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన బిల్లులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్.డబ్ల్యూ.ఎస్) ఆధ్వర్యంలో 2019 నుంచి గ్రామాల్లో ట్యాంకర్‌ల ద్వారా తాగునీటి సరఫరా చేశారు. ఇందుకు గాను మొత్తం 236 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో ప్రకాశం జిల్లాలో దాదాపు 130 కోట్లు ఉన్నాయి. అత్యధికంగా బిల్లులు పొదిలి సబ్ డివిజన్‌లో ఉన్నవి. ఈ విషయంపై పలుమార్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లి బిల్లుల చెల్లింపుకోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈనెల 20వ తేదీన జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూడా మంత్రి సురేష్ సీఎంతో ఈ విషయాన్ని ప్రస్తావించగా అధికారులు రెండు రోజుల్లో బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటారని సీఎం హామీ ఇచ్చారు. చెప్పినమాట ప్రకారం సీఎం ఆదేశాలతో అధికారులు బిల్లుల చెల్లింపుకు చర్యలు చేపట్టారు. ఈరోజు నుంచి ఆన్లైన్‌లో బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టర్‌లు అందరు వారి బిల్లులు అప్లోడ్ చేయించు కోవాలని, ఆన్లైన్‌లో అప్లోడ్ అయిన వాటికి చెల్లింపులు కూడా జరుగుతాయని మంత్రి సురేష్ తెలిపారు. బిల్లుల చెల్లింపునకు అంగీకరించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి కాంట్రాక్టర్‌లు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈ నెల 24వ తేదీన యర్రగొండపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బ్రహ్మంగారి గుడి పక్కన)లో ప్రజా ఆరోగ్య పరిరక్షణ సౌజన్యంతో శంకర కంటి ఆసుపత్రి రూరల్ హోప్ ఫౌండేషన్, అమెరికా, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు ఎగ్జిక్యూటివ్ నాగబాబు తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు ఉచిత వైద్య సంప్రదింపులు ఇవ్వబడున్నారు. ఎంపిక చేసిన వారికి కంటి లోపల అద్దం అమర్చే శస్త్ర చికిత్స భోజనం, వసతి సౌకర్యం ఉచితంగా శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, గుంటూరు వారు సమకూర్చడం జరుగుతుందన్నారు. శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న వారందరూ పున పరీక్ష కొరకు హాజరు కాగలరని తెలిపారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం, ఉబ్బసం వంటి వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా అర్హులైన వైద్యుని ద్వారా శాస్త్ర చికిత్సకై అర్హత కలిగిన ధ్రువ పత్రం తీసుకొని అవసరమైన మందులతో హాజరవమన్నారు. గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న ఎడల వాటికి సంబంధిత రికార్డులు క్యాంపు వద్దకు తీసుకొని రావలెను. పిల్లలు(0-18 సం) సాధారణ కంటి సమస్యలు, మెలకన్ను, శుక్లము, కంటి నుండి నీరు కారుట, దెబ్బల వలన సంభవించిన నల్ల గుడ్డు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్య సేవలు అందించబడునన్నారు. శిబిరం వద్దకు వచ్చేవారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటర్ కార్డు, జిరాక్స్ కాపీలు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబరు తీసుకురమ్మన్నారు. ఈ క్యాంపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, ఏఐటీయూసీ నాయకులు ఆవల యోగయ్య, వై వెంకట శివయ్య పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్ల మూరుతోపాటు భీమవరం, ఈదర, బంగారమ్మ గుట్ట, ముండ్లమూరు, చింతలపూడి, పోలవరం, రాజగోపాల రెడ్డి నగర్, గంగన్న పాలెం, కెల్లంపల్లి, వేముల, తమ్మలూరు, ఉల్లగల్లు గ్రామాలలో శుక్రవారం నిమజ్జన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు ఐదు రోజులు పాటు వినాయకుని వద్ద పూజా కార్యక్రమాలు అందుకున్నారు. పూజారి దుర్భాకుల నగేష్ శర్మమంత్రోచ్ఛ రణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక విగ్రహం వద్ద ఉన్న పది కేజీల లడ్డుకు వేలంపాట నిర్వహించగా ముళ్ళమూరు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బొల్లెపల్లి హనుమంతరావు 8700 రూపాయలకు పాట పాడి పాట కైవసం చేసుకున్నాడు. విగ్రహం ఊరేగింపు సందర్భంగా మేళ తాళాల మధ్య. డిజె సౌండ్ సిస్టంతో యువకులు కేరింతలు కొడుతూ డాన్స్‌లు చేశారు. అనంతరం ఊరు చివరన గల అద్దంకి దర్శిరహదారి పక్కన గల చిలక లేరు వాగులో నిమజ్జనం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ముండ్లమూరు ఎస్సై యువి కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తం చేశారు.

పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి డాక్టర్ బేబీ రాణి అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గల రైతు భరోసా కేంద్ర పరిధిలోని వసుపోషకులు, పాడి పరిశ్రమ రైతులు తదితర వారి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకులు, పాడి పరిశ్రమ రైతులు, పశుపోషకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా వేల్పుల అంకయ్య

విశాలాంధ్ర-కంభం : మొన్న 17వ తేదీన ఆదివారం జరిగిన సీపీఐ 14వ మహాసభలో జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్.వెంకట రావు ఆధ్వర్యంలో వేల్పుల అంకయ్యను సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘము కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి, కె.వి.రమణయ్య, సహాయ కార్యదర్శి, ఊరు మార్పు జోసెఫ్, గిద్దలూరు నియోజకవర్గ ఏఐటీ యూసీ కార్యదర్శి, రాతం.యోగయ్య, కంభం మండల కార్యదర్శి, ఏలం.శ్రీనివాసులు, రైతు సంఘము నాయకులు జక్కా.అంకయ్య, మోక్షగుండం సీపీఐ గ్రామ కార్యదర్శి, మందపల్లె వెంకట కొండయ్య, తాళ్ళ.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీరెలు పంపిణీ

విశాలాంధ్ర - దర్శి : దర్శిలో ఘనంగా టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ కుమారుడు,మాజీ మంత్రి శిద్దా రాఘవరావు క్రిష్ బాబు పుట్టినరోజు సందర్భంగా శిద్దా ప్రతినిధి మందాడి సుబ్బారావు సతీమణి జ్యోతి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి దర్శి నగరపంచాయితీ మహిళా మున్సిపల్ కార్మికులు, వృద్ధాశ్రమంలోని వృద్ధ మహిళలకు, ఒంటరి వృద్ధులకు చీరల పంపిణీ, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దర్శి శిద్దా అభిమానులు అచ్చనాల కోటి,కల్లూరి అనిల్ యాదవ్, నాగూర్ వాలి,శ్రీను బాబు,బాజీ షరీఫ్, బాషా, కాటిపల్లి వీర, దర్శి శివ, కల్లూరి విష్ణువర్ధన్, మందాది లోకేష్, కొండ పాల్గొన్నారు.

నిమజ్జనానికి..విఘ్నేశ్వరుడు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే అగ్రహారం గ్రామం నందు వినాయక చవితి ఐదవ రోజు సందర్భంగా పల్లెల్లో ఉన్న విగ్రహాల మొత్తం శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరాయి. పల్లెల్లో ఉన్న ప్రజలందరూ ఎంతో కోలాహలంగా స్వామివారిని నిమజ్జనానికి తీసుకెళు న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు వారి బందోబస్తు మధ్య విగ్రహాల నిమజ్జనానికి బయలుదేరాయి.

చంద్రబాబుకు బాసటగా కొనసాగుతున్న 'ఉగ్ర' నిరసన

విశాలాంధ్ర-కనిగిరి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసును వ్యతిరేకిస్తూ కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్ష జరిగింది. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు వినూత్నమైన రీతిలో నిరసన కార్యక్రమాలు చేస్తూ మేము సైతం బాబుతో అంటూ నినదిస్తున్నారు. అమరావతి గ్రౌండ్స్‌లో చేపడుతున్న సామూహిక రిలే నిరాహారదీక్ష 10వ రోజుకు చేరుకుంది. నిరాహార దీక్ష ఏసీ సెల్ ఆధ్వర్యంలో జరుగగా మహిళలు, చిన్నారులు సైతం పాల్గొని మద్దతు తెలిపారు. ఈ దీక్షకు సంఘీభావంగా ఉగ్రనరసింహారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు బనాయించి జైలుకు తరలించి ఇబ్బంది పెడుతున్న ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన తరుణమిదే లేదంటే మనందరి పరిస్థితి కూడా భవిష్యత్తులో ఇలాగే అవుతుందని ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. 73 ఏళ్ల వయస్సులో ప్రపంచం మెచ్చుకున్న ఈ నాయకుడు జైలులో ఉన్నా కూడా ప్రజల క్షేమం కోరుకుంటున్న గొప్ప నాయకుడని అన్నారు. చంద్రబాబు ఉంటున్న జైలులో దోమల బెడద తీవ్రంగా ఉన్న కారణంగా ఓ ఖైదీ డెంగీతో మృతి చెందినట్లు అదే జైలులో చంద్రబాబు ఉంటున్నారని ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళనగా ఉందని ఆయన అన్నారు. దీక్ష శిబిరం ఎదుట కుల వృత్తి ఉపకరణాలు ప్రదర్శించి మేము చంద్రబాబుకు అండగా ఉంటామన్నారు. దీక్షలో పాల్గొన్న ఓ మహిళ తన కొడుకుకు తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానంతో బాలకృష్ణ పేరు పెట్టినట్లు తెలియజేసి చంద్రబాబు అరెస్టు ఎంతగానో కలచివేసిందని కన్నీటి పర్యంతం అయింది. రాబోయే ఎన్నికల్లో ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని ప్రకటించారు. ఈ నిరసన దీక్షలో జయంపు గోపాల్, రాపూరి నారాయణ, శ్రీరామ్ భాస్కర్, రాపూరి శ్రీను, రాపూరి బాలకృష్ణ, మేకల లక్ష్మీదేవి, మేకల మాల్యాద్రి, కొమరగిరి రవి,ప్రసాద్, జయంపు సాలమ్మ, చలంచెర్ల నిర్మల, లక్ష్మీదేవి, ఏసమ్మ, వేటగిరి అంకమ్మ, రాపూరి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ కమిటీలను పునరుద్ధరించి పేదలకు భూములు పంచాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ డిమాండ్

విశాలాంధ్ర-పామూరు : అసైన్మెంట్ కమిటీలను పునరుద్ధరించి పేదలకు 5 ఎకరాలు భూమిని పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గుజ్జుల ఎలమంద రెడ్డి భవన్ సిపిఐ మండల సమితి సమావేశం ప్రసాద్ అధ్యక్షతన జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మౌలాలి మాట్లాడుతూ అసైన్మెంట్ కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలో రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలన్నారు. ఎప్పటినుంచో పేదలు, దళితులు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, ఆహార భద్రత కోసం పక్కా గృహాలు ప్రభుత్వం నిర్మిం చి ఇవ్వాలని ఈనెల 25 26 27 తేదీలలో బాపట్ల నగరంలో జరుగు రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల సహాయ కార్యదర్శులు రాగిపాటి సూరిబాబు, పాలపర్తి మస్తాన్ రావు, మోహన్ రావు, నాగరాజు, సత్తార్ రమణయ్య, అబ్బిశెట్టి, ఆదిలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

24, 25వ తేదీల్లో మాగుంట రాఘవరెడ్డి పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 24వ తేదీన ఒంగోలు లోని గాంధీ రోడ్‌లో గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ వారు జరుపుచున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా తాతా ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మార్కాపురంలోని ఎస్‌వికెపి కాలేజీలో మాగుంట వారిచే ఏర్పాటు చేసిన టి10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు మార్కాపురంలో స్థానిక శాసన సభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి స్వగృహము నందు ఏర్పాటు చేయు విందు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం మూడు గంటలకు గిద్దలూరు లోని వైయస్ ఆర్‌సిపి నాయకులు కంకర శ్రీనివాస రెడ్డి (జీవన జ్యోతి కాలేజీ) ఇంటి వద్ద స్థానిక నాయకులను కార్యకర్తలను కలుసుకుంటారు. 25 తేదీ ఉదయం త్రిపు రాంతకంలోని బాల త్రిపుర సుందర దేవి అమ్మ వారి ఆలయంలో జరుగు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు.

ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలి

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్పీకి పత్రం

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ లకు సంబంధించిన ఈహెచ్‌ఎస్, ఇంక్రిమెంట్, ఎస్సార్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ కు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఎండ్లూరి చిట్టిబాబు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ సమస్యల పట్ల ఎస్పీ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి కొలకలూరి ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ భరత్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ వెంగళరెడ్డి, ఈసీ మెంబర్ షాలోమ్ రాజు ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

'బొమ్మరిల్లు' చిన్నారులకు నూతన వస్త్రాలు వితరణ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి మనిషి మానవత్వం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న మనిషికి చేతనైన మేరకు సాయపడాలని దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ అన్నారు. దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొమ్మరిల్లు అనాధ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. మట్టి పాటి జాన్ బాషా కుమార్తె చిన్నారి మొహనూర్ సనా మొదటి పుట్టినరోజు సందర్భంగా బొమ్మరిల్లు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు నూతన వస్త్రాలు. స్వీట్స్, పండ్లు పంపిణీ జేశారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ పేదలకు అండగా ఉండి పలు సేవా కార్యక్రమాలు చేస్తుందని ధనవంతులు కుటుంబంలోని పుట్టినరోజులు పెళ్లిరోజుల్లో అనాధల మధ్య సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకొని వారికి ఆర్థికంగా అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ శ్రీనివాసరావు. నత్తల శ్రీనివాసరావు. బొమ్మరిల్లు నిర్వాహకులు కాసిం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల వ్యవసాయ అధికారిని టూర్ డైరీలో భాగంగా కంభంపాడు రైతు భరోసా కేంద్రంను సందర్శించి పంట నమోదు చేసినటువంటి సర్వే నెంబర్లను సూపర్ చెకింగ్‌లో భాగంగా వ్యవసాయ సహాయకుడు, గ్రామ సర్వే గ్రామ రెవెన్యూ అధికారితో పాటు పొలం కెళ్ళి పంట నమోదు చేసిన వివరాలు సరైనయా కాదని పరిశీలించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి గ్రామ రైతులతో మాట్లాడుతూ పంట నమోదు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఉందని,కాబట్టి పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చెపించుకోవాలని, రైతు భరోసా కేంద్రంలో ఉండే వ్యవసాయ సహాయకులు కూడా ఏ ఒక్క రైతు కూడా మీస్ కూడా ప్రతి ఒక్కరికీ పంట నమోదు చేయాలని సూచించారు. పంట నమోదు చేయించుకున్న ప్రతి ఒక్క రైతు కూడా ఈకేవైసీ చేసి పంట నమోదు చేయించుకున్న వివరాలు సరైనవని ధృవీకరించాలని,రైతు భరోసా కేంద్రం నందు ఫిజికల్ గుర్తింపు కచ్చితంగా పొందాలని రైతులకు తెలియజేయడం ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరుల పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరకుల వితరణ

విశాలాంధ్ర-వినుకొండ: మసీదు మన్యం 1వ లైన్ లో బేల్దారు మేస్త్రి స్వామి బతుకు దెరువు కోసం ఇంట్లో బూందీ పాకెట్స్ పార్సిల్ చేసి కొట్లకి వేస్తారు. ప్రమాదవశాత్తు ఆ ఇల్లు కాలిపోయింది. సరుకు కూడా బూడిదైంది. జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు శివశక్తి ఫౌండేషన్ తరపున వారి కుటుంబానికి సరుకులు, బియ్యం, వంట సామాగ్రి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ అయూబ్ ఖాన్, పి.వి.సురేష్ బాబు, గోల్డ్ కరిముల్లా ఉన్నారు.

ఓటర్ విచారణలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న అధికారులు

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన టీడీపీ ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, డోలా
- క్షేత్రస్థాయిలో ఇష్టానుసారంగా విచారణ
- కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు
- ఎన్నికల అధికారి దృష్టికి అక్రమాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పర్చూరు నియోజకవర్గంలో ఓటరు సవరణ ప్రక్రియలో ఎన్నికల మార్గదర్శకాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారులపై విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలు కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కొందరు అధికారులు అధికార పార్టీ నేతలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్నికల మార్గదర్శకాలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కొందరు ఒత్తిడి కారణంగానే అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకుండా వారినే కొనసాగిస్తున్నా రన్నారు. అధికార పార్టీ నేతలు పథకం ప్రకారం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు కుట్రలకు పాల్పడిందని, నియోజకవర్గ వ్యాప్తంగా కొందరు అక్రమార్కులు కావాలనే బల్కులో ఫారం 7 దరఖాస్తులు చేశారని గతంలో ఎన్నికల కమిషన్‌కు వివరించామని పేర్కొన్నారు. ఎవరి ఓట్లు వాళ్లే తొలగించమని వందల సంఖ్యలో దరఖాస్తులు చేసినట్లు కొందరు అక్రమార్కులు దరఖాస్తు చేశారు. వాటిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన ఎలాంటి స్పందన లేదన్నారు. ఓట్ల తొలగింపు దరఖాస్తుల విచారణలో ఎన్నికల అధికారులు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించడం లేదన్నారు. క్షేత్రస్థాయి విచారణలో ఇష్టానుసారంగా వ్యవహరించిన జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అతని సహాయకులపై తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పర్చూరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎన్నికల మార్గదర్శకాలను పాటించకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. కావాలనే కొందరు వ్యక్తుల పేర్లతో ఫోర్జరీ చేసి, తప్పుడు సమాచారంతో వందల సంఖ్యలో ఫారం 7 తొలగింపుకు దరఖాస్తు చేసిన వ్యక్తులను విచారించకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు, వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు. మోసపూరితంగా అన్యాయంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు లక్ష్యంగా చేపట్టిన ఈ కుట్ర పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓటర్లను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అర్హులైన ఓటర్లందరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, బూత్ స్థాయి అధికారులతో సహా ఇతర అధికారులను ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.

అందరికోసం కాదు కొందరికోసమే మహిళా బిల్లు

- అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి
- ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.వీరభద్రాచారి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నేడు ఉభయ సభలలో ఆమోదం పొందిన మహిళా బిల్లు ఇది అందరికోసం పెట్టిన బిల్లు కాదని, కొందరికోసమే పెట్టిన మహిళా బిల్లుగా ఉన్నదని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.వీరభద్రాచారి విమర్శించారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొన్న లోక్ సభలో, నిన్న రాజ్యసభలో ప్రవేశ పెట్టినపుడు ఏ రాజకీయ పార్టీలు ఓబీసీ కోటా కోసం ప్రస్తావించకుండా ఏక గ్రీవంగా ఆమోదించడం చూస్తే అన్ని పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉభయ సభలలో ఉన్న ఓబీసీ ఎంపీలు కూడా స్పందించక పోవడం బాధాకరమన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కూడా ఓబీసీ కోటా పై సభలో స్పందించకుండా బయట స్పందించడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.నిరంతరం చట్టసభలలో బీసీ వాటాకోసం మాట్లాడుతూ సమయంలో సభలో మౌనం ఎంత వరకు సబబు అని కృష్ణయ్య ను వీర భద్రా చారి సూటిగా ప్రశ్నించారు. దీనిపై త్వరలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు వీరభద్రాచారి తెలిపారు.

అక్రమ అరెస్టులతో టీడీపీని అడ్డుకోలేరు

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైఎస్‌ఆర్‌సిపి పాలనలో అక్రమ కేసులలో చంద్రబాబు నాయుడును ఇరికించిన మాత్రాన తెలుగుదేశం పార్టీని అడ్డుకోలేరని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లు అవినీతిలో నాడే ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి వైయస్ జగన్ అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం నిత్యం తపించే చంద్ర బాబు నాయుడు పై రాజకీయ కక్షతో అక్రమ కేసు పెట్టి ఆధారాలు లేని ఆరోపణలతో జైల్లో పెట్టారని అన్నారు. దేశం గర్వించే నేత చంద్రబాబుని జైల్లో పెట్టాలని కక్షతోనే జైల్లో పెట్టించారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరి, 40 వేల కోట్ల ఇసుక దోపిడీ చేశారని అన్నారు. కరెంటు చార్జీలు పెంచి, నిరుద్యోగం, అన్నదాత కష్టా లు, బడుగు వర్గాలపై దాడులు చేయించారని అన్నారు. అనంతరం వేంపాడు గ్రామంలో బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల కొండలరావు, గంగినేని శేషగిరిరావు, మేదరమెట్ల రమేష్, సర్పంచి వద్దిపోగురవయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక రంగ నిర్మాత మద్దుకూరి

విశాలాంధ్ర-తెనాలి : మనిషిలో కళాత్మకతను వెలికి తీసేది సాంస్కృతిక రంగమనే ధ్యేయంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజానాట్యమండలి కళాకారుల, రచయితల, సంగీత బృందాలు తదితరాలు ఏర్పాటు చేసిన కామ్రేడ్ మద్దుకూరి చంద్రశేఖర రావు, రక్తకన్నీరు నాగభూషణం, కొడాలి ఆదిశేషయ్య, జంగాల సీతారామయ్యలు చిరస్మరణీయులని వక్తలు నివాళులు అర్పించారు. శుక్రవారం తెనాలి, గాంధీనగర్‌లో ఇస్కఫ్ కార్యలయ ప్రాంగణంలో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమర కళాకారుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, గుంటూరు జిల్లా అధ్య క్షులు బొల్లిముంత కృష్ణ వ్యవహరించి మాట్లాడుతూ మనిషిలో కళాత్మకతను వెలికి తీసేది సాంస్కృతిక రంగమనే ధ్యేయం తో నాటి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజానాట్యమండలి కళాకారుల, రచయి తల, సంగీత బృందాలు ఏర్పాటు చేసిన మద్దుకూరి చంద్రం ప్రజానాట్యమండలికి జీవితాంతం కృషి చేసిన రక్తకన్నీరు నాగభూషణం, కొడాలి ఆదిశేషయ్య, జంగాల సీతారామయ్యలు చిరస్మరణీయులన్నారు. మద్దుకూరి చంద్రం సాంస్కృతిక రంగలో ప్రాముఖ్యతను గుర్తెరిగి అనుభవం కలిగిన వ్యక్తిగా పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, రచయితగా, జర్నలిస్టుగా ఎందరెందరికో మార్గదర్శకులన్నారు. సాంస్కృతిక బృందాల ఉన్నతికి కృషి చేసిన మహామనీషి చంద్రం అన్నారు. బొల్లిముంత శివరామకృష్ణ, నార్ల చిరంజీవి, ఆత్రేయ, డైరెక్టర్ వి.మధుసూధన రావులు వారికి చంద్రం మార్గదర్శకులని సమావేశాల్లో ప్రస్తా వించే వారని చెప్పారు. నాటక, నాటిక కళారూపాలను ప్రోత్స హించడం తనకు తెలిసని కృష్ణ చెప్పారు. అరసం నాయకులు కనపర్తి బెనహర్ రక్తకన్నీరు నాగ భూషణం గురించి మాట్లాడుతూ ఇప్టా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా జీవితాంతం ప్రజా సమ స్యలు ఇతివృత్తంగా కళారూపాలన్నింటిని రాష్ట్రేతరంగా ప్రదర్శించి ప్రజా చైతన్యం కోసం కృషి చేసిన వారు నాగభూషణం అన్నారు. రక్తకన్నీరు ఇంటిపేరుగా ప్రజలకు స్థిర పరిచితులుగా చిన్నతనంలోనే కమ్యూ నిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై ప్రజానాట్య మండలిలో నటనా ప్రస్థానం గావించారన్నారు. మహానటి జి.వరలక్ష్మి, కె.యస్.ప్రకాశరావుల పరిచ యంతో సినీరంగ ప్రవేశం చేశారు.

ఉట్టి కొట్టిన విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం పునుగోడు గ్రామంలో శుక్రవారం ఎరుకల రమణయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఉట్టి కొట్టిన విజేతలకు కనిగిరి మండలం వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి బహుమతులు అందించారు. గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరచ పెద నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : స్వచ్ఛ భారత్ మండల రిసో ర్స్ సమన్వ యకర్త కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీ, మానవహారం నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రచారి పాల్గొని విద్యార్థిలచే స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలం దరూ పరిశుభ్రంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరి శుభ్రతను పాటించాలని సూచించారు. వీధులలో చెత్త, నీరు నిల్వలు ఉండ కుండా బ్లీచింగ్, ఎబెట్టు, మడ్డాయిలను పిచికారి చేయాలని తెలియజేశారు.

నరసరావుపేట-మాదిపాడు బస్సు పునరుద్ధరించండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నరసరావుపేట నుంచి మాదిపా డుకు గతంలో బస్సు సౌకర్యం ఉందని, తాత్కాలింగా గత రెండు మూడు నెలల బట్టి నిలిపివేశారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం పెదకూరపాడులో నిర్వహించారు.

నియోజకవర్గ స్థాయి పోటీలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం పెదకూరపాడు నియోజవర్గ స్థాయిలో త్రోబాల్, టెన్నికాయిడ్, యోగ పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో నియోజక వర్గంలోని పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాల నుంచి 30 జడ్పీ పాఠశాలల క్రీడాకారులు సుమారు 200 మంది పాల్గొన్నారు. పాఠశాల పీడీ ఎస్.అరుణశ్రీ మాట్లాడుతూ అండర్-14, 17 బాల్, టెన్నికాయిడ్, యోగలలో బాలుర, బాలికల వేర్వేరుగా ఎంపికలు జరిగాయన్నారు. ఎంపికైన టీం జిల్లా స్థాయిలో పాల్గొంటాయన్నారు. అక్కడ ప్రతిభ కనపరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని అన్నారు.

నిమజ్జనానికి..గణనాథులు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని మెయిన్ బజార్‌లో వేంచేసి ఉన్న గణేష్ యూత్, ఆర్యవైశ్య మండలయూత్, యాదవ యూత్‌ల వారి ఆధ్వర్యంలో గణనాథుల ఉత్సవాలు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని లడ్డు వేలం పాట కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందులో అధిక మొత్తంగా పాడి కొందరు దక్కించుకున్నారు. అనంతరం గణేష్ విగ్రహాలను గ్రామ పురవీధులలో డీజే లతో, పాట కచేరీలతో, మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతు లతో ఊరేగుతూ అంగరంగ వైభవంగా స్థానిక గుండ్ల కమ్మలోనిమజ్జనంచేయడంజరిగింది. ఈ కార్య క్రమంలో గణేష్ యూత్, మండల ఆర్య వైశ్య యూత్, యాదవ యూత్‌ల నాయకులు కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దేవుని నినాదాలు చేసుకుంటూ నిమజ్జనం చేయడం జరిగింది.

రూ.88.500 ధర పలికిన అంబవరం లడ్డు

విశాలాంధ్ర-గిద్దలూరు : వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా మండలంలోని అంబవరం గ్రామంలో బొడ్రాయి దగ్గర శుక్రవారం ఏర్పాటుచేసిన వినాయక స్వామి లడ్డు వేలంపాటలో రూ.88,500 ఇసిరెడ్డి బాల వెంకటరెడ్డి కైవసం చేసుకున్నారు. పట్టణంలోని జువిళ్ల బావి వినాయక స్వామి 117వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన లడ్డు రూ.53 వేలు పట్టణానికి చెందిన వెంకట్రామిరెడ్డి కుమార్తె మోట్ల షణ్ముఖ అంజలి లడ్డు కైవసం చేసుకున్నారు. 5వ రోజు శుక్రవారం వినాయకుని నిమజ్జనం పట్టణంలో, మండలంలోని పలు గ్రామాలలో కుల, మతాలకు అతీతంగా, చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈకేవైసీతోనే రైతు భరోసాకు అర్హులు

విశాలాంధ్ర-పర్చూరు: పంటల ఈకేవైసీతోనే రైతు భరోసా పథకా నికి రైతులు అర్హత సాధిస్తారని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం పర్చూరు సబ్ డివిజన్‌లోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి మండలాలలోని ఆర్బీకే సిబ్బంది, వీఏఏలు, వీహెచ్‌ఏలు, ఎంపిఈ ఓలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడీఏ మోహన రావు మాట్లాడుతూ పంటల నమోదు వంద శాతం ఈనెలాఖరుకు పూర్తి చేయాలని, దానిపై రైతులకు అవగాహన కలిగించాలని తెలి పారు. పర్చూరు మండలంలో 402 మంది, ఇంకొల్లు మండలంలో 239 మంది, కారంచేడు మండలంలో 284 మంది, యద్దనపూడి మండలంలో 266 మంది ఉన్నారని, ఆర్బీకేలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, కౌలు రైతులకు రుణాలు మంజూరు కృషి చేస్తున్నా మని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు రామ్మోహ నరెడ్డి, ఆది నారాయణ, వేణుగోపాల్, హబ్ ఏఓ సమరనాథ్ ఉన్నారు.

పౌష్టికాహారంతో రక్త హీనత నివారణ

విశాలాంధ్ర-పర్చూరు: కిషోర్ బాలికలకు పౌష్టికారహారం ఇవ్వటం వలన రక్త హీనత నివారణ అవుతుందని సిడీపీఓ సుభద్ర తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో పౌష్టికాహార మహోత్సవాలలో భాగంగా ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఖాళీస్థలంలో ప్రకటన బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర, తెనాలి : ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలలో చెట్లు కొట్టించి, మెరకులు తోలించుకొని, నీరు నిల్వలేకుండా చేయాలని మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు కోరారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో శుక్రవారం పట్టణంలోని 14వ వార్డులో స్మశానం రోడ్డులో ఖాళీస్థలంలో ప్రకటన బోర్డులు ఏర్పాటు చేశామని అన్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు వర్షాకాలం కావడం వలన దోమలు వృద్ధి చెందే కాలమైనందున ప్రజలు తమ పరిసరాలలో నీరు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నగర దీపికలు దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ వేసి యాంటీ లార్వాల్ ఆయిల్స్ స్ప్రే చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కె.హెచ్.నిర్మల, ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, యం.పి.హెచ్.ఇ.ఓ. ఎ.చంద్రమౌళి, ప్రియదర్శిని, అనుపమ, ప్రవీణ్‌కుమార్, సంధ్య, చంద్రశేఖర్, నగరదీపికలు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో మధుబాబుకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో గల నవులూరుకు చెందిన మెడకాయల మధుబాబు జిల్లా, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడలలో కొన్నాళ్లుగా వరుస విజయాలు సాధిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న 36వ ఇంటర్ డిస్ట్రిక్ స్టేట్ లెవెల్ అథ్లెటిక్ మీట్ హాడీల్స్‌లో మధుబాబు పాల్గొనడం జరిగింది. వర్సిటీ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన అండర్ 18 పురుషుల విభాగంలో 400మీ హాడీల్స్‌లో మధుబాబు ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. అథ్లెటిక్స్‌లో వరుస విజయాలు సాధిస్తున్న మధుబాబుకి విజేత స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, పి వి ఎస్ బి సత్యనారాయణ, ఐ వెంకట్రావులు అభినందనలు తెలిపారు. అలాగే విజయానికి కారణమైన కోచ్ కృష్ణ మోహన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళగిరికి చెందిన పలువురు మాజీ క్రీడాకారులు, మంగళగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, మధుబాబు బంధువులు అభినందనలు తెలిపారు.

జగన్ కుంభకోణాలను దారి మళ్లించేందుకే అక్రమ కేసులు

ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలను దారి మళ్ళించేందుకే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించి, అరాచక పాలన చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ పట్టణంలో 10వ రోజు శుక్రవారం బీసీ సంఘం నాయకులు రిలే నిరాహార దీక్షలను కొనసాగించారు. దీక్షలో పాల్గొన్నవారికీ అశోక్‌రెడ్డి సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చేయటం మరిచి, అధికారంలోకి వచ్చిన నాటి నుండి దోచుకోవటమే పనిగా పెట్టుకున్న జగన్ రెడ్డి తాను చేసిన ఇసుక, మద్యం, గంజాయి స్కామ్ లను పక్కదారి పట్టించేందుకే అక్రమాలకు పాల్పడుతూ, ఎటువంటి ఆధారాలు లేకున్న కూడా అధికారాన్ని అడ్డం పెట్టుకొని బాబు గారిని ఇబ్బందులకు గురి చేస్తున్నా డన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుంటే, జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం కుంభకోణాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు.బీసిల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తే,నేడు వైసీపీ ప్రభుత్వం బీసిలకు వెన్నుపోటు పొడిచి చేతి వృత్తుల వారిని రోడ్డుపాలు చేసిందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన ప్రజా క్షేత్రంలో అంతిమ విజయం తెలుగుదేశం పార్టీదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, పార్లమెంట్ నాయకులు కేతం శ్రీనివాసులు, ఆరెపల్లె మల్లిఖార్జున, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, బొందలపాటి రమణ, నంది శ్రీను, బిల్లా రమేష్ యాదవ్, పందరబోయిన శ్రీనివాసులు, పాల్వాయి మురళీ, దండూరి రామకృష్ణ, గుర్రం వెంకట రాజు, చిలకల రమణ, బత్తుల రవి, శ్రీను, కంచర్ల కిరణ్ గౌడ్, బొర్రా రాఘవేంద్ర యాదవ్, మూలింటి పాండు, సిరిగిరి రాజశేఖర్, కాకర్ల వాసు, రమణ, వడ్లమాని సుబ్బరాయుడు, ప్రసాద్, సతీష్, బీసి మహిళా నేతలు నల్లబోతుల రమాదేవి, చిటికెన లలిత, వెలుతుర్ల మల్లీశ్వరమ్మ, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.